



"ఏ నాకోసం ఎవరో వచ్చారు" అంది మా ఆవిడ ముందు గదిలోంచి.

లోపల ఎక్కడో ఉన్న నేను అది విని గబగబ బయటికి రాబోయాను.

వీధి గుమ్మానికి మధ్యగా ఒకావిడ నిలబడి ఉంది. వచ్చినది ఆడమనిషి — అందులోనూ పెద్ద వయస్సుదావిడ అన్న విషయం తెలియగానే మళ్ళీ గబాలున లోపలికి వెళ్ళిపోయాను.

అప్పుడు నేను చేస్తున్న పని వంట. మాలో ఇంకా ఆడది నెలకి ఒక మూడు రోజుల పాటు 'విశ్రాంతి' తీసుకుని ముందు గదిలోంచి "అందులో ఇది వేయండి. కారం అంతవసరం, పిల్లలకి ఒడికి సైమంటుంది, వేడినీళ్ళు పెట్టారా?... పోనీలెండి నాన్నా, నాన్నగారు మర్చిపోయారు. ఈ రోజుకి చన్నీళ్ళు పోసుకోండి" ఇలాగా ఆదేశాలు చేసే అలవాటు ఉంది. దానిమంది మహాచేసినాన్నరుగు వారికీపాయనవారికీ భయ పడకానీయండి, అనాదిగా వస్తున్న ఆచారం కాస్తా ఇంట్లో ఏ చెడు జరిగినా 'అందుకే' కోసమే వచ్చిందేమోనన్న అనుమానం వదలక పోవడం వలన కానీండి — ఇంకా మానలేక పోతున్న వాటిలో మేమూ ఒకరం.... గబగబ చొక్కా వేసుకుని, అద్దంలో ఒక కొంచెంగా దువ్వి బయటికి వచ్చాను.

ఇంతలోనే మా "ఆవిడ ఎవరు?" అన్న ఆలోచన మాత్రం వదల్ని పీడకుండా వెంటాడుతోంది. ఎదు







రుగా నిలబడ్డ తర్వాత మళ్ళా పరిశీలనగా చూశాను.

మనిషి బాగా ఎర్రగా ఉంది. తమలపాకులు తరుచుగా వేయడం వలన ఆ చిహ్నాలు కనబడు తూనే ఉన్నాయి. బట్ట కట్టడంలో, తల దువ్వడంలో కొంత 'ఆస్తి నాగరికత' కనబడి తీరుతోంది. అయితే అసలు విషయంలో మాత్రం ఇంకా నేను నోడుతూనే ఉన్నాను. ఆవిడ ఎవరు అన్న దానికి సమాధానం చిక్కడం లేదు.

నా పేరు ఫలానా అని చెప్పాను. ఇంటిపేరుతో సహా. "అయ్యో, సరి అండి. మీరు మరొకరను కున్నాను, అంటూ తిరిగి వెళ్ళిపోతుందనుకున్న నేను ఆవిడ'—'అవునండి అందుకన్నే కద వచ్చింది" అనడంతో నిరుత్సాహ పడ్డాను.

"రండి, రండి, కూర్చోండి" అంటూ అప్పటికి కుర్చీ చూపించాను. వచ్చింది. నా కోసమేనని నిర్ధారణ అయింది కద.

పడక కుర్చీ లాక్కుని కూర్చుంది. "మీరూ కూర్చోండి మరి అరగంట కూర్చునే వెడతాను. అంత సేపు మీరు నిలబడడం కష్టం" అని, "మీ ఆవిడ గారా" అంది నా ఆవిడ వైపు చూసి.

"అవునండి" అన్నాను.

"నమస్కారమండి" అని దానితో అని "అప్ప టికి మీకింకా పెళ్ళి కాలేదు లెండి. మేము వెళ్ళి పోయాక అయినట్లుంది" అంది నాతో. మళ్ళీ తనే "అయినట్లున్నట్టు వేమిటి—ఎదురుగా మనిషి కనబడుతుంటేను" అని బిగ్గరగ నవ్వింది.

నేనూ నవ్వేశాను. అయితే ఈవిడ చహరా మాత్రం నాకు అందకపోవడం వలన బుర్ర పని చేస్తూనే ఉంది.

"మొత్తానికి నా బ్రహ్మచారి జీవితం నాటి పరిచయం" అనుకున్నాను.

"మీ రీ మధ్య రాయడం లేదేం?" అంది.

"అవునండి... చూస్తున్నారుగా—ఈ హడా వుడంతా" అన్నాను.

"అయితే మాత్రం ఆడవాళ్ళతో వంటలు చేసుకుంటూ రాయడం లేదటండీ?" అంది.

అవునన్నట్లు తలూపింది నా ఆవిడ—దానికి మంచి నమ్మకం ఇన్ని కాగితాలు, పెన్ను నిండా సిరా పోసిస్తే తనూ రాయగలనని.

"అవును గాని, మాస్టారూ, ఇంకా మీరు కూడా ఇలా 'వెడంగా' కూర్చోవడాలు మానలేదేమిటండి?" అంది.

నా ఆలోచనా ప్రపంతి మళ్ళీ ఎలో దారి పడుతోంది. "కనుక ఈవిడ ఇరుగు పొరుగు పరిచయస్తురాలు అయుండకూడదు." అనుకున్నాను.

తానే మళ్ళీ పెద్దగా నవ్వింది. "మీకు హాయిగా ఉన్నట్లుంది ఆయన ఇలా వంట చేసి పెట్టడం. నిజమేననుకోండి. కాని జైల్లో పెట్టినట్లు, అంట రానితనం పాటిస్తున్నట్లు అలా కూర్చోవడం అసహ్యంగా లేదూ? అంతగా సరదాగా ఉంటే ఎప్పుడో ఒక ఆదివారం ఇలా పడుక్కుర్చీలో కూర్చుని ఆయనకి చెప్పేయండి—"ఇదుగో, శ్రీవారూ, ఈరోజు నీకూ ఆదివారమే, మీరు వంట చేయాలి" అని—అంతేకాని మనకి మనం శిక్ష వేసు కోవడం లాంటిదిది. పూర్వకాలం అమ్మవారి అమ

గ్రహానికి తలలు నరుక్కునేవారుట, హోమంలో పడేలా!" అంటూ బిగ్గరగా నవ్వింది.

ఆవిడ ధోరణి నాకేం అంతు పట్టడం లేదు.

"మేం ఇప్పు డివన్నీ మానేశామండి. భగవంతుడి దయవలన ఈ వూరు వదిలి పోవడంతో శని వదిలింది మాకు. పాత చింతకాయ భావాలు అన్నీ వదిలాయి" అంటూనే "నే నెవరో మాస్టారుకి ఇంకా అంతు పట్టినట్లే లేదు. అయితే రచయితే కాని మాస్టారు నటుడు కాదు కదా. అందువలన ముఖంలో కలిగే భావాలు దాచుకోలేక పోతున్నారు. ఏం, మాస్టారూ" అంది.

అలా పూర్తిగా కన్నంలో దొంగ దొరికినట్లు నేనెప్పుడూ దొరికిపోలేదు.

"ఆఁ, ఆఁ, అదే ఆలోచిస్తున్నాను—కొంచెంగా పాత పరిచయం కావడం వలన" అంటూ నసిగాను.

"నేను కృష్ణమూర్తి గారి భార్యనండి" అని పెద్దగా నవ్వింది.

సత్యభామ గుర్తు కొచ్చింది కాని ఈవిడెవరో? సినిమాలో ఆఖరి సీనులో వాడి తంతుగా ఉంది నా పని. మతి పూర్తిగా రాక ముఖం మీద చక్రాలు చక్రాలుగా తిరగడం చూపిస్తారు.

"మాస్టారూ లాభం లేదు. కథల ధ్యాసంతో పడి మనుషుల్ని మర్చిపోయినట్లున్నారు." అంటూనే కుర్చీ మరి కొంచెం దగ్గరగా లాక్కుని "మీరు వంటరిగా మేడమీద గదిలో ఉండే వారు. కింది భాగంలో మే ముండే వాళ్ళం. నేనూ అప్పుడే కాపరానికి..."

ఆవిడ మాట ఇంకా పూర్తి కాకుండానే నాకు స్పృహ వచ్చేసింది. రావడమేమిటి, నాకు తెలియకుండానే నేను లేచి నిలబడడమేమిటి — రెండూ ఒక్కసారే జరిగిపోయాయి.

ఆవిడ పకపక నవ్వుతోంది.

"ఏమిటి మీ రింతలా మారిపోయారు? ఆశ్చర్యంగా ఉంది నాకు" అన్నాను నిజంగానే విపరీతమయిన ఆశ్చర్యంతో.

నేను ఉద్యోగంలో చేరిన కొత్త రోజులు... కృష్ణమూర్తిగారు నా కన్న ఒకటి రెండు సంవత్సరాలు ముందు చేరారు మా ఆఫీసులో. ఉద్యోగం రావడం, అప్పటిదాకా మన ముఖం చూడని ఆడపిల్లల తండ్రులు మన చుట్టూ తిరగడం, చివరికి ఏదో ఒక బోనులో మనం పడిపోవడం మామూలు. అదేవిధంగా కృష్ణమూర్తి పడిపోవడం. ఈవిడ కాపరానికి రావడం జరిగాయన్న మాట. నేను వీళ్ళ పై గదిలో బ్రహ్మచారి జీవితానికి చేరినప్పటికి ఈవిడ కొత్తగా కాపరానికి వచ్చిందన్న మాట.

వయసుకి తగిన కుతూహలం నాలోనూ ఉండేది ఈవిడ ఎలా ఉంటుందో చూడాలని! అయితే బాగా ఎరుగున్న అతని భార్య కావటాన సంస్కారం అడ్డం వచ్చేది. కాని అంతకన్నా ముఖ్యమయినది ఈవిడ ప్రవర్తన అనే చెప్పాలి. నేను ఆ వీధి మూల కనబడగానే గుమ్మంలో నిలబడిన తను బాణంలా లోపలికి పారిపోయేది. ఒకొక్కప్పుడు నాకు చిరాకు వేసేది కూడా. చుట్టు పక్కల నున్న ఆడవాళ్ళతో మాట్లాడుతున్న మనిషల్లా నన్నంత దూరంలో చూడగానే గభాలున మాయమయి పోయేది. కటార్లు వంచి రసపట్టులో ఉండడం వలన ఆ మిగిలిన ఆడవాళ్ళు నా వంక విసుగ్గాను, కోపం గాను చూస్తూ విడిపోయే వాళ్ళు. అటువంటి సందర్భాలలో నేను ఒక దోషిలా బాధ పడేవాడిని. మగవాడిని చూసి ఎందు కా పరుగులు అనిపించేది.

"మారువేషం వేసుకుని గభాలున రిక్షాలోంచి దిగితే ఏం చేస్తుందో" అనుకునే వాడిని కసిగా.

ఒకసారయితే ఇంచుమించు అటువంటి పరిస్థితి వచ్చింది. వీధిలో ఏదో వూరేగింపు రావడంతో తదేకంగా అటువైపే చూస్తున్న ఈవిడ నా రాకని గమనించక పోవడం వలన నేను చాలా దగ్గరకు వచ్చేదాకా అలానే నిలబడిపోయింది. అప్పటిదాకా ఆవిడ ఎలా ఉంటుందో చూడాలన్న నా కోరిక హటాత్తుగా చచ్చిపోయి ఇప్పు డీవిడ నన్ను చూసిందంటే ఆ కంగారులో ఎక్కడయినా పడిపోతుందేమోనన్న భయం ఆవరించుకుంది. ముందుకు వెళ్ళడమా మానడమా అన్న సందిగ్ధంలో పడ్డాను. అంతలో తను నన్ను చూడడం, దెబ్బ తిన్న లేడిలా చెంగున లోపలికి పరుగెత్తడం, ఆ పరుగెత్తడంలో మధ్య గది దగ్గర చీర కాలికి అడ్డం పడడంతో ముందుకి పడిపోవడం విన్నపాటులో జరిగిపోయాయి.

చిక్కచచ్చిపోయాను, నేను చాలా కోపం వచ్చింది కూడా. ఒక కవిగారు చెప్పారొక సభలో "పెద్ద మనిషి ఎవరయినా ఇంటికి వచ్చి "వారున్నారా అండి?"అనడిగితే తలుపు చాటునుంచి సమాధానం చెపుతారుట ఆడవాళ్ళు. ఆ సమాధానం సరిగా వినబడక మళ్ళీ అడిగితే ఏం తప్పో అని భయపడి పోరాడాట వచ్చినాయన. అదే గాజులు మలారం అతని కెదురుగా కూర్చుని చేతులు అప్ప చెపుతారు" అని.

ఆనాటి నుంచి ఒక రకమయిన పగ సాధింపు ధోరణి ఏర్పడింది నాలో. ఎందుకో నాకే తెలియదు. "ఆవిడ కంటికి నేను రాక్షసుడిలా కనబడతానా, రోజీ నముకుంటోందా" అని. ఇదివరలో నేను మెట్లు దిగి వస్తుంటేనూ, పెరటి వైపుకి పంపు వగయిరాల కోసం వెళ్ళవలసి వస్తేనూ ఏదో పాట పాడినట్లు, చెప్పులు చప్పుడు చేస్తున్నట్లు — నా రాకని తెలియజేసేవాడిని హెచ్చరికగా.

ఇప్పుడా పని చేయడం మానేశాను. నాలో 'కసి' అని చెప్పానే అటువంటి దేదో పెరగడం మొదలయింది. చప్పుడు చేయకుండా మెట్లు దిగిపోయే వాడిని. పంపుదగ్గర ఉన్న తను ఆ బిందె అలాగే వదిలి పారేసి లోపలికి పరుగు తీసేది. వెంటనే "కృష్ణమూర్తి గారూ బిందె నిండి నీళ్ళన్నీ వృథా పోతున్నాయి. అసలే నీటి కరువు ఈ వూరిలో" అని అరిచే వాడిని నవ్వుతూనే.

"ఆఁ ఆఁ వస్తున్నానయ్యా, "ఏమే మళ్ళీ పంపు దగ్గర ఆ నీళ్ళన్నీ తోడుక్కురలా. బిందె నిండగానే తీయక పోయావు" అని ఆవిడని అంటూ తనే వచ్చి బిందెపక్కన పెట్టేవాడు.

"ఆ గోతిలో పడిన నీళ్ళన్నీ తోడమనండి" అనాలనిపించేది కాని ఆయన్ని ఇబ్బంది పెట్టడం


మంచి పుస్తకాలు

శుభం !! (1)మీరు ఇంగ్లీషులోనే మాట్లాడండి. (2) మేనర్స్ (మర్యాద, మన్నన)
కోర్సు నెం. 1 కోర్సు నెం. 2
అఁబడిపూడి

ఇంగ్లీషు అక్షరం ముక్క రాకపోయినా పై పుస్తకాలు చదివితే ఇంగ్లీషులో మాట్లాడేస్తారు. ఎవరైనా మాట్లాడితే మీకు అర్థం అవుతుంది. 6 రూపాయిలు పంపితే పోస్టులో పంపిస్తాము. వి. పి. పద్ధతి లేదు.

జలజ ప్రచురణలు-విజయవాడ-3.

దేవి పిల్సు REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు
స్వస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21




ఆంధ్రప్రదేశ్ లో ఏజన్సీలు
ఇవ్వబడుచున్నవి

VIJAYA/Masula

ఇష్టంలేక వానే సేవాడిని.

కాని నా ఈ అర్థంలేని కోపం నన్నొక ఇబ్బంది కరమయిన స్థితిలో పడేయడం వలన తరవాత నా ప్రవర్తన మార్చుకోవలసి వచ్చింది.


ఒకరోజు రోడ్డు మీద పోతున్న ఒక స్నేహితుడ్ని కలవాలన్న తొందరలో గది తలుపు కూడా వేయకుండా మెట్ల మీదుగా పరుగెత్తుకుంటూ దిగాను. నేనున్న మేడ మెట్లు ఒక వంపు తిరిగిన తరువాత మరో మూడు మెట్లు అయాక నేల మీదికి దిగుతాయి. తొందరగా ఉన్నప్పుడు ఆ వంపు దగ్గర నుంచి దూకేయడం నా కలవాటు.

సరిగా అలానే దూకానారోజు. ఆ దూకడం సరిగా ఆవిడ మీదికీ దూకడం జరిగింది. మలుపుకి అవతల నుంచి తను వస్తుండడం వలన నా కావిడ కనబడలేదు నేను శబ్దం చేయక పోవడంవలన నా రాక ఆవిడకి తెలియలేదు.

అలా హఠాత్తుగా మీదికి పడినట్లు దూకిన మనిషిని చూసి ఆవిడ భయపడిపోయి వెనక్కి ఒంగడంలో పడబోయింది.

అలా పడకుండా ఆవిడని ఆపడం కోసం ఆవిడ జబ్బలు రెండూ గట్టిగా పట్టుకోవలసి


# క్రమం తప్పకుండా పొదుపు చేయండి. మీరు కన్న కలలన్నీ నిజమే అవుతాయి.



## అలహాబాద్ బ్యాంక్ రెకరింగ్ డిపాజిట్ స్కీమువల్ల మీరు సాధించగల్గుతారు.

ఈ స్కీములోని గొప్ప విశేషమల్లా మీ శక్తి మేరకు డిపాజిట్ చేసుకోగల సొమ్మును నిర్ణయించుకోడమే! కనీసం 10 రూ. నుండి 1000 రూ. వరకు దాచుకోవచ్చును. కాలపరిమితి 1 నుండి 10 సం. లు.

అంతే కాదు పొదుపు చేసుకోడమే కాకుండా సునాయాసంగా ఆదాయం కల్పిస్తుంది. గడువు తీరగానే మీరు డిపాజిట్ చేసిన సొమ్ముకు 50% కంటే ఎక్కువే తిరిగి లభిస్తుంది...ఇంకా ఎక్కువే రావచ్చును. మీరు కలలుకన్నవి కొనుక్కుందుకు వీలౌతుంది.

వివరాలకు మీకు దగ్గర్లోవున్న అలహాబాద్ బ్యాంక్ బ్రాంచికి వెళ్లండి.

**అలహాబాద్ బ్యాంక్**
మీ స్వంత బ్యాంకు
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

LI-AB 3-TEL

వచ్చింది నాకు. నా చేతుల కింద ఆమె చేతులు మెత్తగా ఉన్నాయి. బెదిరి పోయిన ఆమె ముఖం నాకు అతి దగ్గరలో ఉంది. ఆవిడ చాలా రంగు గలదని, అంతగానూ అందం కలదని తెలిసింది ఆ రోజునే.

ఆలా క్షణకాలం గడిచినాక అప్పటి నా స్థితి స్ఫురణకి వచ్చి గభాలున ఆవిడని వదిలేసి వెళ్ళి మేడ మెట్లెక్కి గదిలోకి దూరి తలుపు వేసేసు కున్నాను.

అనుకోని ఈ సంఘటన నాలో భయాన్ని కలి గించింది. అంతలో తలుపు చప్పుడవడంతో తీసి చూద్దును కదా కృష్ణమూర్తిగారు.

ప్రాణం ఎగిరిపోయింది.

ఆయన నవ్వుతోసుకుంటూ లోపలికి వస్తూనే "ఏందయ్యా, నా ఆవిడని పట్టుకున్నావుటగా?" అన్నాడు.

నేను కంగారు పడిపోయాను. "అది కాదండి, ఇంకే.. నేను.. మెట్లు..."

ఆయన నా మాట పూర్తి కానివ్వలేదు. "అదే లేవయ్యా, నీకాటికి ఉరికావుటగ — హడలి చచ్చిం దిలే!" అని నవ్వి, "ఏందది కొత్త పుస్తకం ఇదే మేంటి. దీన్లో నేనా నీ కథ పడింది—చాలా బాగా రాశావటగా—విజయ చెప్పింది లే— ఆదేలే మా ఆవిడ. దానికి నీ కథలంటే చాలా ఇష్టంలే. అవును గాని అన్నట్టు అసలొచ్చిన విషయం పోతుంది. ఇది గిదిగో దీన్ని చూడు. మా ఆవిడ రాసింది కాని కథ —నువ్వు రోజూ నీకు చూపించమంటుంది—నా గుర్తుండి చావదు. ఎలా ఉందో చెప్పు, బాబూ. ఎక్కడన్నా వేయించరాదూ?" అన్నాడు.

నేను తెల్లబోయాను—'అంటే ఈయన వచ్చింది పోట్లాడేందుకు కాదన్న మాట" అనుకుని మాట్లాడ కుండా కథ కాగితాలు తీసుకుని "కథలు వేయిం చడం అంటూ ఉండదండి. బావుంటే వాళ్ళే వేస్తారు—రాసి పంపడం మాత్రం మన పంటు" అన్నాను.

"అదేదో చూడు. మరి నే వెళ్ళనా" అని పుస్తకం తీసుకుని పోతూ మళ్ళీ వెనక్కి వచ్చి నవ్వుతూ "అన్నట్టు స్నానం చేయాలిటు—నువ్వు చెయ్యి— మా ఆవిడకి చాదస్తంలే. అసలు నే వొచ్చింది అందు కేలే. దానికి రేపు స్నానం మర్చిపోకు. ఏం మాట్లా కోకు. వేడి నీళ్ళు పెట్టిస్తానా?" అని నా సమా ధానం కోసం చూడకుండానే వెళ్ళిపోయాడు.

అంత చాదస్తురాలు...

"మాస్టారూ, గతంలోకి వెళ్ళిపోయినట్టున్నారు" అన్న ఆవిడ మాటతో "నిజంగా నమ్మలేకుండా ఉన్నాను, విజయలక్ష్మిగారూ. నేను మిమ్మల్ని తాకి నందుకే స్నానం చేయమన్నారు అంటా" అంటూ ఆపేశాను.

ఫక్కున నవ్వింది ఆవిడ. నా ఆవిడ నావైపు చూస్తోంది, ఆవిడని నేను తాకడమేమిటా అన్నట్టు! 'అనుమానం' ఉందనా పోదామా అన్నట్టు కన బడుతోంది దాని ముఖంలో.

"అది సర్లెండి, నేను మీకు నా కథలు తెచ్చి స్తానే అంటే విషయమేనా మాట్లాడరే?" అంది

ఆవిడ ఇంకా నవ్వుతూనే.

"మీ రివ్వడం కాదు. కృష్ణమూర్తిగారిచ్చారు" అన్నాను.

"కాదు. నేను ఇదుగో ఇది ఇచ్చింది! మీరు దిద్దారు కూడా నా కథని—అందుకే మిమ్మల్ని 'మాస్టారూ' అంటున్నాను—గమనించలేదూ?" అని చెప్పింది.

ఆడవాళ్ళు అంత పెద్దగా నవ్వుతూంటే నా కదోలా ఉంటుంది. స్త్రీ స్వాతంత్ర్యంలో ఇది కూడా భాగమేమో!

"మీ చేతి చలవ వల్ల ఈనాడు నేనింత దాన్నయా నంటే!" అంది.

ఏంతయిందో నా కర్థం కాక "అంటే? అన్నాను.

"తెలియదన్న మాట మాస్టారికి. అనుకుం టూనే ఉన్నాను – మీరు వ్రాయడం మానేసి చాలాకాలం అయిందికదా. కనీసం పుస్తకాలు చూడమన్నా మానేస్తున్నారా—అదీ లేదా?

"లేదు - ఎప్పుడో అప్పుడప్పుడు.

"అదీ సంగతి — అందుకే మీకు తెలియలేదు కనీసం అనుమానం అయినా కలగలేదు. జయ లక్ష్మి పేరుతో కథలు, సీరియల్ చూడలేదా మీరు?'

తెల్లబోయాను.

ఫెళఫెళ నవ్వింది—"నేనేనండి మాస్టారు."

"ఏమిటి — నిజంగానే జయలక్ష్మి మీరేనా? అడిగింది మా ఆవిడ మంచం దిగి నిలబడుతూ. దాని ముఖంలో ఆనందం, ఆశ్చర్యం చెప్పనలవి కాకుండా ఉన్నాయి. దగ్గరకొచ్చేసి ఆవిడని కావలించేసుకుంటుందేమోననిపించింది.

"అవునండి, బాబు, నేనే —చదువుతుంటారా? అడిగింది దాన్ని ఇక నన్ను వదిలేసింది.

మా ఆవిడకి మాట రావడం లేదు నోటి వెంట. సాక్షాత్తు వాణిశ్రీ వచ్చి "నా నటన ఎలా ఉంటుం దండి" అనడిగినట్లు ఉబ్బి తబ్బిబ్బయిపోతోంది. "చదవటమా? నేను మీ ప్రతి కథ తప్పకుండా చదువు తానండి. ఇప్పుడొస్తున్న సీరియల్ కూడా — బాగుందంటారు! అవును కానండి, కాశ్మీరులో సునీత, రాజేష్‌లు వెడుతుంటే రాజేష్‌ని లోయ లోకి దొర్లిపోయేట్లు చేశారు కద తరవాత తరవాత... అతను బతుకుతాడా? అడిగింది గాని సమాధానంగా ఆవిడ "రాజేష్ చచ్చిపోతాడు. సునీత ఒంటరిగా తిరిగి ఆడుగోలను వచ్చేస్తుంది" అని ఎక్కడ చెబుతుందోనని హడలి పోతోంది.

పకపక నవ్వింది ఆవిడ. "మీలాంటి పాఠకులే మాకు వెన్నెముకలు. రాజేష్ పోడండి, బాబూ. మంచులోంచి జారిపోతుంటే ఆ లోయలో మామిడిచెట్టు ఒకటి ఉంటుంది. దాని కొమ్మలో రాజేష్ చొక్కా చిక్కుకుంటుంది. పాలిస్టర్ చొక్కా కదా, చిరుగదు లెండి. మాస్టారు అప్పుడే నా వంక చూస్తున్నారు తప్పు పట్టుకునేందుకు."

కెవ్వున కేకేసి కళ్ళు మూసేసుకున్న సునీత చెవులకి "డార్లీ, ఇక్కడున్నావా? అనే మాటలు వినబడతాయి.

కళ్ళు తెరిచి చూస్తే ఎదురుగా 'షరీ' నవ్వుతూ







పూర్తి జీవితానికి అసాధారణమైన బలం

జీవనానికి మరింత కుతూహలాన్ని చేకూర్చి పెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఇందు శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యోహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనంద మయమౌతుంది.

ఇప్పుడు అనువైన కొత్త ప్యాక్‌లో

ఒకాసా

పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.

ఒకాసావారి ఉచిత పుస్తకం కోసం వ్రాయండి

OKASA CO. PVT. LTD.
P.O.Box No. 399, Bombay-400001

తాడు. "బావా' అని అరిచి మళ్ళీ కళ్ళు మూసు కుంటుంది సునీత.

"ఏం జరిగింది, డాలీ?" అని అనునయంగా అడిగితే భయం భయంగా ఆ లోయలోకి చూపి స్తుంది. "ఏం జరిగిందా' అని వంగి చూసిన ఫణికి చెట్టుకొమ్మకి వేళ్ళాడుతున్న రాజేష్ కనబడు తాడు. అతనికి స్పృహ ఉన్నట్లు తోచ దతనికి.

వెంటనే ఫణి ముఖ కవళికలు మారిపోతాయి. బిగ్గరగా నవ్వేసి "డాలీ, ఇప్పుడు నీ ప్రియుడి ప్రాణాలు నీ చేతుల్లోనే ఉన్నాయి" అంటాడు.

"అంటే?" అంటుంది అర్థం కాని సునీత.

"నన్ను చేసుకుంటానని, వాడిని మరిచిపోతానని మాటివ్వు. నిమిషంలో నా జీప్‌లో మా క్యాంప్‌కి వెళ్ళి హెలికాప్టర్ తెచ్చి అతన్ని రక్షిస్తాను. లేకపోతే..."

సునీత భయంతో ఆ మాట అంది.

అంతే మళ్ళీ "లేకపోతే డాలీ, ఇప్పుడీ జీవితాన్ని పెట్టెలు ఆ లోయలోకి పోసేసి నిన్ను పుల్ల వదే స్త్రా గీసి పీడి చొక్కా కాలి.'

తెప్పున కేకేసింది ఈసారి మా ఆవిడ.

నవ్వక నవ్వింది ఆవిడ — పడుకున్నందుకు తగిన శాస్తి అయిందా — అన్నట్లు.

'కాశ్మీరులో మామిడి చెట్లుంటాయా' అని కాసేపు సందేహం కలిగింది కాని, ఉండే ఉంటాయి, లేకపోతే ఎందుకు రాస్తుంది — అని పూరు కున్నాను.

"తరవాత ఏమవుతుంది?" అడిగింది మా ఆవిడ.


"నే చెప్పను ఇంతవరకయినా ఆ ఇష్యూ వచ్చే సింది. మా వూళ్ళో అందుకు చెప్పను అని నన్ను పత్రికల వాళ్ళు కొట్టడమా ఇలా కథ చెప్పేస్తే?" అనడిగింది నన్ను.

"నావి సీరియల్స్ ఎప్పుడూ పడలేదండీ" అన్నాను తప్పు చేసిన వాడిలా.

"ఇంతకీ ఇప్పుడు కేవలం మిమ్మల్ని చూద్దా మని వచ్చాను మాస్టారూ! రేడియోలో కథల మీద మా స్లిడెంటే వచ్చాను. సరే ఇక పెళ బయలు వెళ్ళే పదా. మాస్టారున్నారని ఇటొచ్చాను. వెళ్ళిపోవాలి. సాయంత్రం పబ్లిషర్, కోసం ఎదురు చూస్తుంటాడు. వచ్చేస్తానని చెప్పి ఇటొచ్చాను. పాపం రమ్మని వాళ్ళు తీసుకొన్నారు అన్నట్లు నెల కొక నవల కావాలిట. వెయ్యరూపాయలు ఇస్తాడుట ఇవ్వచ్చుంటారా?'

నాకొంచెం సిగ్గనిపించింది. అసలు నావి ఒక్క పుస్తకం కూడా రాలేదు మరి! "నాకు తెలియ వండి ఇవన్నీ. ఎప్పుడో రాశాను. ఆ రోజులు వేరు... అవును కాని మీ ఇంటి పేరు ఇప్పుడు పడుతున్న పేరు ఒకటి కాదనుకుంటాను పైగా మీ పేరు విజయలక్ష్మి కదా!

బిగ్గరగా నవ్వింది "మాస్టారికి మంచి అను మానమే వచ్చింది. మా పుట్టింటి వారి ఇంటి పేరుతో రాస్తున్నాను. నా పేరులోంచి 'వి' కూడా దానికి కలిపే జయలక్ష్మి అనే పేరు మాత్రం ఉంచాను... వస్తాను, మాస్టారూ.




వారపత్రిక వాళ్ళకి సీరియల్ లేటవుట కావాలిట— వాళ్ళతో కూడా మాట్లాడాలి. నే నొచ్చానని తెలిసి మహిళా మండలి వాళ్ళు పిలిచారు. కాదనలేక పోయాను. ఇవన్నీ ఎలా తెమలుతాయో ఏమిటో' అంటూనే లేచి బయటికి వెళ్ళిపోయింది.

నేను ఆవిడని సాగనంపుదామని చెప్పులు వేసు కున్ని వేసుకుని బయటికి వచ్చేసరికి టకటక వీధి కుళాయి తిరుగుతోం దావిడ. వెనక్కివచ్చి కూర్చు న్నాను.

"ఎంత అదృష్టం — ఈ రోజు నేను ఇంట్లో ఉంటే పాపం—భోజనం చేసి వెళ్ళి ఉండేది"అంది నొచ్చుకుంటూ మా ఆవిడ.

"అంత అకస్మాత్తుగా వెళ్ళిపోయిందేమిటి" అన్నాను సాలోచనగా.

"ఆ బావుంది — అవతల పెద్ద మనుషులతో పని. రేడియోలు, పత్రికలు పుస్తకాల పబ్లిషర్లు."

నేను లేచి వంటింట్లోకి వెళ్ళిపోయాను. నాకా ఆశ్చర్యంగానే ఉంది. ఆనాడు నేను చూసిన ఆవిడ కథ నాకేమా బాగా లేదు. "బాగానే ఉంది, దేని కయినా పంపండి." అని చెప్పి పంపేశాను. అటువంటిది ఎంతగా కృషి చేసిందో! "ఎట్టి దలా ఉంటే సరే" అనుకున్నాను—మా ఆవిడ్ని కూడా నిరుత్సాహ పరచడం మంచిది కాదనిపించింది.

మర్నాడు ఆఫీసుకు వెడితే మా రంగనాథం కన బడ్డాడు. అతను కృష్ణమూర్తికి పినతల్లి కొడుకు. "విజయలక్ష్మిగారు ఉందా, వెళ్ళిపోయిందా?" అడిగాను.

"ఏ విజయలక్ష్మి?"

"మీ కజిన్ కృష్ణమూర్తి భార్యేయ్."

"ఆవిడా! ఎప్పుడొచ్చిం దసలు?"

"అదేమిటి, నిన్న వచ్చిందిగా. పాపం, అవతల రేడియో ప్రోగ్రాం, పత్రికలవాళ్ళు, పబ్లిషర్ అన్ని అవతలకి నెట్టి వచ్చింది కద. వెంటనే వెళ్ళిపోయిందా అని."

"ఏమిటి బ్రదర్! మాట్లాడేది, రేడియోలు, పత్రికల అంటే ఏమిటి? అది ఎలా వచ్చింది?" అన్నాడు చిరాగ్గా.

"ఎలా ఏమిటోయ్. బెజవాడలో రేడియో స్టేషన్ మాట్లాడాలట ..." అంటూ విషయం అంతా వివరంగా చెప్పాను.

నిరుత్తరుడయిపోయాడు. "లేదు, గురూ, ఏదో పొరపాటు జరిగింది. పాపం, ఆవిడేమిటీ— మడి, పూజలు, జపాలు రోజంతా ఆవిడకి. ఎవ్వరినీ ముట్టుకోదు; ఎవ్వరింట్లోనూ మంచినీళ్ళు కూడా తాగదు ... అన్నట్టు కథలంటే ఏమిటి? కొన్ని రోజులు తెగ రాసిందట కథలు, నవలలు. మా వా డంటుండే వాడు—"మా ఆవిడకి పిచ్చెక్కుతుం దేమోరా అబ్బాయి. ఒక్క కథ అయినా వాళ్ళు వేసుకుంటే బావుండును. అన్నీ తిరిగి వచ్చేస్తున్నా... డా...కేమో ఆ పిచ్చి తగ్గడం లేదు" అని.

ఇందులో ఏదో తిరకాసుంది. అసలు నా కెవ్వడికీ చెప్పి వచ్చిందో లేదో" అన్నాడు.

మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెడితే మా ఆవిడ చిన్న మొహం తో "నిన్న మనింటికి రాలేదూ— ఆవిడ ఫోటో పడింది పేపర్లో. చూడలేదూ?" అనడిగింది.

"అవును, మహిళా మండలి లో మాట్లాడతానంది కదా." అన్నాను.

"నా బొందా కథ. పిచ్చెక్కిందిట ఆవిడకి ... చూడండి" అని పేపరు నా చేతి కిచ్చింది.'

ఆవిడ ఫోటో కనబడింది. దాని క్రింద "మతి స్థిమితం లేక ఇల్లు వదిలి వెళ్ళిపోయింది. విజయవాడ ప్రాంతాల్లో ఉంటుందని భావిస్తున్నాము. ఆచూకీ తెలియజేసిన వారికి ..."

పూర్తిచేయకుండానే గబగబ బయటికి పరు గెత్తాను రంగనాథంకోసం. ఆవిడ ఎక్కడుంటుందో నాకు తెలుసు — పుస్తకాల షాపులు, పత్రికల కార్యాలయాలు, రేడియోల చుట్టుపట్ల అని.

★